# SSC PUBLIC EXAMINATIONS, MARCH - 2013

## SOCIAL STUDIES (HISTORY & CIVICS)

## PAPER - I – PART - A

## PRINCIPLES OF VALUATION

## (TELUGU VERSION)

---

**GENERAL INSTRUCTIONS :**

1. *Social Studies being a content subject, language mistakes need not be penalized.*

2. *Any relevant point other than laid down in the principles may be valued and assessed.*

3. *If more than required questions are answered exceeding the limit in a section, all answers should be valued and the answers with maximum marks should be considered.*

4. *Awarding 1/4 mark should be avoided.*

5. *Border cases should be dealt with great care.*



http://apsocial.weebly.com/

## PART – A

## SECTION – I

Marks = 35

5 x 2 = 10 M

సూచనలు :- 1) ప్రతిగ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

## Group - A

1. "ఏమ్స్ టెలిగ్రాం" అంటే ఏమిటి ?

జ. 1. తమ పాలకురాలు ఇసాబెల్లాతో విసిగిపోయిన స్పెయిన్ ప్రజలు క్రీ.శ. 1863 లో ఆమెను సింహాసనం నుంచి తొలగించి, ఆ స్థానాన్ని ఆక్రమించమని ప్రష్యా రాజు సమీప బంధువైన లియోపోల్డ్‌ను కోరారు.

2. లియోపోల్డ్ వారసత్వం గురించి ఫ్రాన్సు తీవ్రమైన అభ్యంతరాలు లేవనెత్తింది. అందువల్ల లియోపోల్డ్ స్పెయిన్ సింహాసనం అధిష్ఠించడానికి అంగీకరించలేదు.

3. స్పెయిన్ వారసత్వ విషయంలో జోక్యం చేసుకోనని ప్రష్యా రాజు వాగ్దానం చేయాలని నెపోలియన్-III కోరాడు. దీనిని ప్రష్యా రాజు తిరస్కరించాడు.

4. మొత్తం సందేశాన్ని బెర్లిన్‌లో ఉన్నటువంటి బిస్మార్క్‌కు టెలిగ్రామ్ ద్వారా ఏమ్స్ నగరం నుండి పంపాడు. టెలిగ్రాం లోని సారాంశాన్ని ప్రష్యా – ఫ్రాన్స్ ప్రజల మధ్య పరస్పరం ద్వేషం రగుల్కొల్పుతుందనే రీతిలో బిస్మార్క్ అన్వయించాడు.



http://apsocial.weebly.com/

5. ఫలితంగా ఫ్రాన్స్, ప్రష్యాల మధ్య యుద్ధం మొదలైంది.

( ప్రతి పాయింటుకు $^1/_2$ మా)

$4 \times ^1/_2$ = 2 మా

**2. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి ?**

జ. 1. ఆస్ట్రియా రాజరిక వారసుడయిన ఫెర్డినాండ్‌నూ అతని సతీమణి సోఫియానూ బోస్నియా రాజధాని సరయెవోలో ఒక బోస్నియన్ సెర్బ్ క్రీ.శ. 1914 జూన్ 28 న హత్య చేశాడు.

2. బోస్నియాపై చర్య తీసుకోవాలని ఆస్ట్రియా తీర్మానించింది. 48 గం॥ల లోపల నేరస్తులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆస్ట్రియా ప్రభుత్వం సెర్బియన్ ప్రభుత్వానికి తుది హెచ్చరిక పంపింది.

3. సెర్బియన్ ప్రభుత్వం ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో క్రీ.శ. 1914 జూలై 28 న ఆస్ట్రియా సెర్బియాపై యుద్ధం ప్రకటించింది. ఇది మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమైంది.

2 మా

**3. గాంధార శిల్పకళా సంప్రదాయం గూర్చి వ్రాయండి.**

జ. 1. కనిష్కుడి కాలంలోని శిల్పులు, బుద్ధుడితో పాటు బోధిసత్వుడి ప్రతిమలను మలిచే వినూత్నమైన కృషికి అంకితమయ్యారు.



http://apsocial.weebly.com/

2. కనిష్కుడి కాలంలోని ఈ నూతన కళను "గాంధార కళ" అని పేర్కొనడమైనది. ఈ కళకు సంబంధించిన నమూనాలలో అధిక భాగం గాంధార ప్రాంతంలో కనిపించడం వల్ల దీనికాపేరు వచ్చింది.

3. బౌద్ధ మతపరమైన విషయాలకు గ్రీకు కళారూపాలను కూడా వర్తింపచేయడం వల్ల ఈ కళను "గ్రీకో బౌద్ధమత కళ" అని కూడా పేర్కొనడమైనది.

4. ముఖ లక్షణాలూ, నొక్కుల జుట్టూ గాంధార కళకు చెందిన విశిష్ట లక్షణాలు. ఈ బొమ్మలలో వస్త్రాల మడతలు కూడా కనపడుతాయి.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా) $4 \times {}^1/_2$ = 2 మా**

4. హోమ్ రూల్ ఉద్యమం అనగానేమి ?

జ 1. భారతదేశంలో హోమ్ రూల్ లేదా స్వపరిపాలనను ప్రవేశపెట్టాలనే డిమాండ్‌కు అనుకూలంగా హోమ్‌రూల్ ఉద్యమం ప్రారంభమైనది.

2. 1915–16 మధ్య రెండు హోం రూల్ లీగ్‌లు ప్రారంభమయ్యాయి. ఒక లీగ్ లోకమాన్య తిలక్ నాయకత్వంలో ప్రారంభం కాగా మరొకటి అనిబీసెంట్ నాయకత్వంలో ప్రారంభమైంది.

3. ఈ రెండు హోమ్ రూల్ లీగ్‌లు దేశవ్యాప్తంగా తీవ్రమైన ప్రచారం నిర్వహించాయి.

4. హోమ్ రూల్ లీగ్ చేపట్టిన పనులలో ప్రజలలో రాజకీయ అవగాహనను పెంచడం, రాజకీయాల మీద విద్యార్థులకు తరగతులు నిర్వహించడం, కరపత్రాలు ముద్రించి పంచడం, నిధులు సేకరించడం వంటివి ముఖ్యమైనవి.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా) $4 \times {}^1/_2$ = 2 మా**



http://apsocial.weebly.com/

## GROUP - B

**5.** సమ న్యాయ పాలన (Rule of Law) అంటే ఏమిటి ?

జ. 1. ప్రజాస్వామ్యంలో చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి.

2. జన్మ వల్లగాని, సంపదవల్ల గాని, ఎవరికీ ప్రత్యేక హక్కులు అనుమతించబడవు. దీనినే సమ న్యాయ పాలన అంటారు.

**( ప్రతి పాయింటుకు 1 మా) 2 × 1 = 2 మా**

**6. బాలల హక్కులను నాల్గింటిని పేర్కొనుము.**

జ. బాలల హక్కులు :

1. జీవించే హక్కు
2. రక్షణ హక్కు
3. అభివృద్ధి హక్కు
4. భాగస్వామ్య హక్కు

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా) 4 × $^1/_2$ = 2 మా**

**7. రాజకీయ క్షేత్రంలో స్త్రీల ప్రస్తుత స్థానాన్ని వివరించండి.**

జ. 1. మన దేశంలోని స్త్రీలకు ఓటు హక్కు, రాజకీయ పదవికి దేనికైనా పోటీ చేసే హక్కును రాజ్యాంగం ప్రసాదించింది.

2. అత్యున్నత స్థాయి రాజకీయ పదవుల్లో చాలా తక్కువ మంది స్త్రీలకు అవకాశం లభిస్తోంది.



http://apsocial.weebly.com/

3. వయోజన ఓటు హక్కును వినియోగించుటలో స్త్రీలు స్వతంత్రంగా ఆలోచిస్తున్నారు, వ్యవహరిస్తున్నారు.

4. స్థానిక సంస్థల్లో మూడో వంతు సీట్లు స్త్రీలకు ప్రత్యేకించబడ్డాయి. దీనివల్ల అట్టడుగు పాలనా స్థాయిలో 10 లక్షల మంది స్త్రీలు ప్రజలకు ప్రాతినిధ్యం వహించే శక్తిగా ఎదిగారు.

5. వీరిలో సుమారు 75000 మంది స్త్రీలు స్థానిక సంస్థలకు అధ్యక్షులయ్యారు. ఈ అవకాశం వల్ల స్త్రీలకు రాజకీయాధికారం కొంతమేరకు లభించింది.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా)**

$4 \times {}^1/_2 = 2$ మా

**8. రోడ్డును ఉపయోగించటంలో భద్రత చర్యలు ఎందుకు తీసుకోవాలి ?**

జ. 1. జనాభా అభివృద్ధి వల్లా, మోటారు వాహనాల వినియోగం వల్లా మన దేశంలోని పట్టణాలు, నగరాలలో రవాణా పరిమాణం ఎంతో వేగంగా పెరిగిపోతున్నది.

2. భారతదేశంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎంతో పెరిగింది. దీని ఫలితంగా పట్టణాలలోను, నగరాలలోను ఎంతో మంది మరణిస్తున్నారు. కనుక రోడ్లను ఉపయోగించుటలో భద్రతా చర్యలు పాటించాలి.

**( ప్రతి పాయింటుకు 1 మా)**

$2 \times 1 = 2$ మా

## SECTION - II

సూచనలు : 1. ఏవేని నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యములలో సమాధానములు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 4 × 1 = 4 మా

**9. కార్బోనరీ అనగా నేమి ?**

జ. విదేశీ రాజకీయ నియంత్రణ నుంచి ఇటలీకి విముక్తి కల్పించి, రాజకీయ స్వాతంత్ర్యం ఏర్పాటు చేయడం కోసం నేపుల్స్‌లో ఏర్పడిన రహస్య విప్లవ సంఘమే కార్బొనరీ.

**10. అపార్తీడ్ అనగా నేమి ?**

జ. దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రభుత్వం శ్వేతజాతి వారిని శ్వేతేతర జాతుల వారిని పూర్తిగా వేరు చేయు జాతి వివక్ష విధానాన్ని అపార్తీడ్ అంటారు. 1 మా

**11. లెనిన్ ఏ పత్రిక సంపాదకుడు ?**

జ. లెనిన్ సంపాదకత్వం వహించిన పత్రిక పేరు "ఇస్క్రా"

**12. భారత రాజ్యాంగం ఎప్పుడు ఆమోదించబడింది ?**

జ. భారత రాజ్యాంగం ఆమోదించబడిన సంవత్సరం 1949. 1 మా

**13. "స్కామ్" అంటే ఏమిటి ?**

జ. తప్పుడు పద్ధతుల ద్వారా, చట్టబద్ధం కాని విధానాల ద్వారా, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం, ఇతరులను మోసం చేయడం ద్వారా పెద్ద ఎత్తున ధనాన్ని సంపాదించడం ద్వారా అపఖ్యాతి పొందటాన్ని "స్కామ్" అంటారు. 1 మా

http://apsocial.weebly.com/

14. NIEO ను విస్తరించుము.

జ. New International Economic Order
నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ. 1 మా

## SECTION - III

4 × 4 = 16 మా

సూచనలు : 1. ప్రతి భాగము నుండి రెండేసి ప్రశ్నలకు తగ్గకుండా నాలుగు ప్రశ్నలకు సమాధానములిమ్ము.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

15. "జర్మనీ ఏకీకరణలో" బిస్మార్క్ పాత్ర ఏమిటి ?

జ. 1. <u>విధానము :</u> బిస్మార్క్ ప్రష్యా ప్రధానమంత్రిగా జర్మనీ ఏకీకరణ దిశగా నడిపించిన వ్యక్తిగా ప్రధాన పాత్ర పోషించాడు. ఆయన విధానం "క్రూరమైన బలప్రయోగం (Blood and Iron) మీద ఆధారపడి ఉన్నది. అతి పటిష్టమైన సైనిక శక్తి ద్వారా కేవలం 6 సం॥రాల స్వల్ప కాలములో మూడు యుద్ధాల ద్వారా జర్మనీ ఏకీకరణ సాధించడంలో విజయవంతమయ్యాడు. $^1/_2$ మా.

2. **డెన్మార్క్‌తో యుద్ధం :** ష్లెష్‌విగ్, హోల్‌స్టీన్ రాజ్యాల సమస్యను లేవనెత్తి ఆస్ట్రియా సహకారముతో డెన్మార్క్‌తో యుద్ధం చేసి దానిని ఓడించి ష్లెష్‌విగ్ పాలనను తీసుకుని హోల్‌స్టీన్‌ను ఆస్ట్రియా నియంత్రణలో ఉంచడమైనది. 1 మా.

3. **ఆస్ట్రియాతో యుద్ధం :** ష్లెష్‌విగ్, హోల్‌స్టీన్ రాజ్యాలపై ఆధిపత్యం కొరకు ఆస్ట్రియాతో వివాదం ఏర్పరచుకొని ఇటలీ సహకారంతో ఆస్ట్రియా పై దండెత్తి దానిని పరాజయం పాలు చేశాడు. ఉత్తర జర్మన్ సమ్మేళన రాజ్యాన్ని రూపొందించాడు. దక్షిణ రాజ్యాలు ప్రష్యాతో ఒక సైనిక ఒప్పందం మీద సంతకాలు చేశాయి. 1 మా.



http://apsocial.weebly.com/ 

4. **ఫ్రాన్స్‌తో యుద్ధం :** 1870 లో స్పెయిన్ సింహాసనమును అధిష్టించే సమస్య మీద ఫ్రాన్సుతో యుద్ధాన్ని ప్రకటించి దానిని ఓడించాడు. ఈ యుద్ధం ఫ్రాంక్‌ఫర్ట్ సంధితో ముగిసింది.
**1 మా.**

5. **ముగింపు :** విజయం సాధించిన ప్రష్యా సైనికులు జర్మనీ అవతరణ ప్రకటించి ప్రప్రథమ ఐక్య జర్మన్ చక్రవర్తిగా విలియం–I ను పట్టాభిషేకం చేశారు. ఈ విధంగా 1871 నాటికి జర్మనీ ఏకీకరణను సాధించడం జరిగింది. **1/2 మా.**

**16. రష్యా విప్లవం 1905 కు గల కారణాలను పేర్కొనండి.**

**జ : 1. అవినీతిమయమైన ప్రభుత్వము :**

జార్ ముఖస్తుతి చేసే వారి చేతుల్లో పడిపోయాడు. ఉద్యోగులు వీరి చేతిలో పావులుగా మారినారు. ఆ విధంగా రష్యా ప్రభుత్వము విపరీతంగా అవినీతిమయమై పోయింది.

**2. సామాజిక పరమైన అవినీతి :**

సమాజంలో కులీనులూ, పురోహితులూ కొన్ని ప్రత్యేకమైన అధికారాలు చెలాయించేవారు. సామాన్య ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురైనారు.

**3. జార్ యిష్టాయిష్టాలు :**

రష్యా సైనికులు, జార్ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా బానిసలుగా మారారు. సైన్యం ప్రజాగ్రహానికి గురైంది.

**4. నికొలస్–II పై రస్‌పుటిన్, రాణి చూపిన దుష్ప్రభావాలు :**

అధమ సన్యాసియైన రస్ పుటిన్ రాణికి మార్గదర్శకుడైనాడు. వీరిరువురూ నికొలస్–II చేత బలవంతంగా క్రూరమైన చర్యలు చేయించారు.


http://apsocial.weebly.com/

**5. నిరంకుశ పాలనా సూత్రము :**

నికొలస్-II సింహాసనము అధిష్టించిన వెంటనే నిరంకుశ పాలనా సూత్రాన్ని స్థిరంగా పరిరక్షించే ఉద్దేశ్యాన్ని ప్రకటించాడు.

**6. రాజకీయ పార్టీల ఉమ్మడి లక్ష్యం :**

ఉదారవాదులు, రాజరికవాదులు, సోషలిస్టులు, రివల్యూషనరీలు అందరి యొక్క ఉమ్మడి లక్ష్యము రష్యాలో జార్ పాలనను నిర్మూలించటము.

**7. రష్యన్‌ను ప్రభుత్వ భాషగా ప్రకటించుట :**

నికొలస్-II రష్యాలోని అన్ని జాతులకూ రష్యన్ భాషను తప్పనిసరి చేశాడు.

**8. జపాన్ చేతిలో రష్యా ఓటమి :**

చిన్న దేశమైన జపాన్ చేతిలో రష్యా ఓడిపోవడం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహోదగ్రులయ్యారు. సమ్మెలు నిర్వహించారు. విప్లవ తరంగం అవతరించింది.

ఈ కారణాలన్నియూ 1905 రష్యా విప్లవానికి దోహదపడినాయి.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా) $8 \times {^1/_2} = 4$ మా**

**17) అలీనోద్యమ పాత్రను గురించి చర్చించండి.**

జ. 1. "అలీన విధానము" భారతదేశ విదేశాంగ విధానము యొక్క మూల సూత్రము.

2. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అమెరికా, సోవియట్ రష్యా కూటములలో చేరకుండా తటస్థ వైఖరి అవలంబించుటే దీనియొక్క అర్థము.



http://apsocial.weebly.com/

3. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఈ అలీన విధానము యొక్క రూపశిల్పి.

4. అలీన విధానము ఒక తటస్థ వైఖరి. కాని భారతదేశము రెండు కూటములతో సకారాత్మక వైఖరిని అనుసరించింది.

5. భారతదేశ విదేశాంగ విధానము యొక్క లక్ష్యము ప్రపంచ శాంతిని కాపాడుతూ యుద్ధాల బారి నుండి ప్రపంచాన్ని కాపాడుటయే.

6. వివిధ ఖండాలకు చెందిన స్విట్జర్లాండ్, స్వీడన్, ఆస్ట్రియా, ఐర్లాండ్, ఈజిప్ట్ వంటి అనేక దేశాలు అలీన విధానాన్ని అనుసరించాయి.

7. అలీన దేశాల కూటమి అగ్రరాజ్యాల ఆధిపత్యమును కొంతవరకు నిరోధించ గలుగుతోంది.

8. అంతర్జాతీయ రాజకీయాలలో అలీనోద్యమము చెప్పుకోదగిన పాత్రను పోషించినది.

**( ప్రతి పాయింటుకు $^1/_2$ మా) $8 \times {}^1/_2 = 4$ మా**

**18. భారత జాతీయోద్యమంలో "గాంధీజీ" నిర్వహించిన పాత్ర ఏమిటి ?**

జ. 1. జాతీయ వాదాన్ని అణచివేసే విధానంలో భాగంగా బ్రిటిష్ వారు 1919 సం॥లో రౌలత్ చట్టమును తయారు చేసి అమలు పరచినారు. ఈ పరిస్థితి గాంధీజీని భారత జాతీయ ఉద్యమంలో ప్రవేశింప జేసింది. అహింస, సత్యాగ్రహము వీరియొక్క ఆయుధాలు.

**2. సహాయ నిరాకరణ ఉద్యమం :**

1919 జలియన్ వాలాబాగ్ దురంతాలు గాంధీజీని 1920 సం॥లో "సహాయ నిరాకరణ" ప్రారంభించేట్టు చేసింది. దీనిలో భాగంగా ప్రజలు బ్రిటిష్ ప్రభుత్వానికి సహాయాన్ని నిరాకరించారు.

3. **శాసనోల్లంఘన ఉద్యమం :**

బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశంలో కొన్ని సంస్కరణలను సూచించేందుకు 1927 సం॥లో సైమన్ కమీషన్ ను ఏర్పాటు చేసింది. బ్రిటిష్ వారు ఉప్పు తయారీ పై కూడా పన్ను విధించారు. దీనికి నిరసనగా గాంధీజీ 1930 లో శాసనోల్లంఘన ఉద్యమము/ఉప్పు సత్యాగ్రహమును చేపట్టి ఉప్పును తయారు చేశారు. గాంధీజీ 1931 లో రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

4. **క్విట్ ఇండియా ఉద్యమం :**

1942 సం॥లో గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చి "చేయండి లేదా చావండి" అను నినాదాన్నిచ్చినారు.

గాంధీజీ యొక్క ఆదర్శవాదము, ఆచరణాత్మకమైన దృక్పథము భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించి పెట్టాయి.

**( ప్రతి పాయింటుకు 1 మా) 4 × 1 = 4 మా**

## SECTION – III

## GROUP – B

**19. "జాతీయ సమైక్యత" ను పెంపొందించటానికి తోడ్పడే అంశాలను తెల్పండి.**

జ. 1. **చారిత్రక ఉత్తర దాయిత్వం :**

(ఎ) రెండువేల సంవత్సరాలకు పూర్వం నుండియే భారతీయులు ఒక ఉన్నతమైన సంస్కృతినీ, నాగరికతనూ తమ జీవన విధానంలో ప్రస్ఫుటం చేశారు. భారతీయులందరికీ ఒక ఉమ్మడి చరిత్ర ఉంది.

(బి) ప్రాచీన కాలంలో ఈ దేశాన్ని 'భరత వర్షం' అని, ముస్లిం విజేతలు 'హిందుస్థాన్' అని, బ్రిటిష్ పాలకులు 'ఇండియా' అని పిలిచారు.

2. సమాఖ్య వాదం :

(ఎ) నిజమైన సమాఖ్య భావన భారతదేశంలోని వివిధ జాతుల మధ్య అంతర సంబంధాలను బలీయం చేస్తున్నది. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు పునర్విభజన చేయబడిన తర్వాత ఈ రాష్ట్రాలు సమిష్టి పురోగతిలో తమ వంతు పాత్రను, కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాయి.

3. రాజకీయ పార్టీలు :

(ఎ) రాజకీయ పార్టీలు వివిధ ప్రాంతాల, కులాల, తెగల ప్రజలను తమ సభ్యులుగా చేర్చుకుంటాయి. సాధారణ ఉమ్మడి సమస్యలపై వారంతా ప్రజలను సమీకరిస్తారు.

(బి) రాష్ట్రాలు పటిష్టంగా ఉంటే కేంద్రం పటిష్టంగా ఉంటుందని ఈ పార్టీలు విశ్వసిస్తాయి.

4. సామాజిక అవరోధాల తొలగింపు :

(ఎ) జాతీయ సమైక్యత, వాస్తవంగా సామాజిక, సాంస్కృతిక, సమైక్యతల సమాహార రూపం. ఈ విధమైన ఐక్యతా సాధనకు అవరోధాలైన మత, కుల, ప్రాంతీయ అసమానతలు, వివక్షతలను పారద్రోలాలి.

5. సంస్థాగత ఏర్పాట్లు :

(ఎ) జాతీయ సమైక్యతను పెంపొందించడానికి మన దేశంలో కొన్ని సంస్థాగత ఏర్పాట్లు జరిగాయి. అవి ఒకే రాజ్యాంగం, ఒకే పౌరసత్వం, పౌర సంబంధమైన, నేర సంబంధమైన ఒకే రకం చట్టాలు, సమగ్రమైన ఒకే న్యాయ వ్యవస్థ, భారతీయ పరిపాలనా సేవ (IAS), భారతీయ పోలీస్ సేవ (IPS) మొదలగునవి.

ఏవైనా నాలుగు పాయింట్లు. ప్రతి పాయింటుకు 1 మా.

$4 \times 1 = 4$ మా

**20. సార్వత్రిక ప్రాథమిక విద్యా లక్ష్యాన్ని సాధించడానికి తీసుకోవలసిన చర్యలు ఏవి ?**

జ. 1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సార్వత్రిక ప్రాథమిక విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్ణీత వయః పరిమితులలోని బాల బాలికలంతా గుర్తించబడ్డ పాఠశాలలో చేరడం నిర్బంధం చేయాలి.

2. ముఖ్యంగా బాలికలు పాఠశాలలో చేరడం ఎంతో అవసరం.

3. పాఠశాలలో చేరిన వారి నిలుపుదల, వ్యర్థతను తగ్గించడం, పాఠశాల సామర్థ్యాన్ని, నాణ్యతను పెంచడం, వనరులను సక్రమంగా వినియోగించడం మొ॥ ప్రాథమిక దశలోనే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

4. వ్యవస్థాపరమైన సౌకర్యాల కల్పన, అభివృద్ధి జరగాలి.

5. బోధనాభ్యసన వాతావరణాన్ని సజీవంగా, ఆసక్తికరంగా, అర్థవంతంగా మలచాలి.

6. వెనుకబడిన ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో ప్రాథమిక విద్యావ్యాప్తి కోసం మరింత కృషి జరగాలి.

7. పిల్లలను పాఠశాలకు పంపవలసిన ఆవశ్యకతను గుర్తించడానికి వారి తల్లిదండ్రులలో తగు స్పృహను కలిగించాలి.

8. పేద వర్గాల వారికి, కొన్ని వెనుకబడిన వర్గాల వారికి ప్రత్యేక సదుపాయాలు, ప్రోత్సాహకాలు కలిగించాలి. ఉదా: హాస్టల్స్, ఉచిత పుస్తకాలు, దుస్తులు మొ॥నవి.

**ప్రతి పాయింటుకు $^1/_2$ మా.**

**8 × 1 = 4 మా**

**21. మన దేశంలో ఎన్నికల విధానాన్ని తెల్పండి.**

జ. 1. ఎన్నికల సంఘం లోక్‌సభకు మరియు రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికల తేదీలను, ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటిస్తుంది.



http://apsocial.weebly.com/

2. ప్రతి నియోజక వర్గంలోను ఎన్నికల నిర్వహణకు, పర్యవేక్షణకు ఒక 'రిటర్నింగ్' అధికారిని నియమిస్తుంది.

3. ఓటర్ల జాబితాలో నమోదు కాబడి, ప్రతినిధిగా ఎన్నికగుటకు తగిన అర్హతలు, ఆసక్తి గల అభ్యర్థులు తమ నామ ప్రతిపాదన పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పిస్తారు. ఓటర్ల జాబితాలో పేరున్న వ్యక్తులు వీరిని ప్రతిపాదిస్తూ, బలపరుస్తూ సంతకాలు చేయాలి. రిటర్నింగ్ అధికారులు తమకు సమర్పించబడిన నామ ప్రతిపాదన పత్రాలను పరిశీలించి క్రమబద్ధమైన నామ ప్రతిపాదనల జాబితాను ప్రకటిస్తారు.

4. పార్టీల అభ్యర్థులకు ప్రత్యేకించబడిన గుర్తులు కేటాయిస్తారు. స్వతంత్రులైన అభ్యర్థులు, ఎన్నికల సంఘంవారి స్వేచ్ఛా సంకేతాల జాబితాలోని ఏదో ఒక గుర్తును ఎంపిక చేసుకుంటారు. తదుపరి బ్యాలెట్ పత్రాలను ముద్రిస్తారు. ఈ బ్యాలెట్ పత్రాలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన గుర్తులు ఉంటాయి.

5. జిల్లా ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రిసైడింగ్ అధికారులను, పోలింగు సిబ్బందిని నియమిస్తారు.

6. పోలింగ్ జరిగే తేదీన ఓటర్ల జాబితాలో నమోదైన ఓటర్లను మాత్రమే ఓటు వేయడానికి అనుమతిస్తారు. ఓటర్లు ఓటు వేసినట్లుగా గుర్తింపు కోసం ఎడమ చేతి చూపుడు వేలుపై చెరిగిపోని సిరాగుర్తు పెడతారు.

7. ఓటరు, తాము ఎంపిక చేయదల్చుకున్న అభ్యర్థి పేరుకు ఎదురుగా బ్యాలెట్ పత్రంలో స్వస్తిక్ ముద్ర వేసి నిర్ణీత విధంలో మడిచి బ్యాలెట్ పెట్టెలో వేస్తారు. (2004 లో నిర్వహించబడిన 14వ సాధారణ ఎన్నికల నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఎన్నికలు నిర్వహించబడుతున్నవి.)

8. పోలింగ్ పూర్తయిన తరువాత బ్యాలెట్ పత్రాలున్న పెట్టెలకు సీలు వేసి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలిస్తారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఓట్లను లెక్కిస్తారు. అత్యధిక ఓట్లు సంపాదించిన వ్యక్తిని ఎన్నికైన అభ్యర్థిగా ప్రకటిస్తారు.

**ప్రతి పాయింటుకు $^{1}/_{2}$ మా.**

**8 × 1 = 4 మా**



http://apsocial.weebly.com/

**22. మోటార్ సైకిళ్ళు, స్కూటర్లు నడిపేవారు ఏఏ జాగ్రత్తలు గైకొనాలి?**

**జ. మోటారు సైకిళ్ళు, స్కూటర్లు నడిపేవారు పాటించవలసిన జాగ్రత్తలు :**

1. రెండు చక్రాల వాహనం వేగంగా పోవునపుడు దాని బ్రేకులను అకస్మాత్తుగా ఉపయోగిస్తే అవి పడిపోయే అవకాశం ఎక్కువ. కావున అకస్మాత్తుగా బ్రేకులను ఉపయోగించరాదు.
2. ముందున్న వాహనానికి దూరంగా ఉండాలి. వాహనాల వరుసల్లోకి చొచ్చుకొని పోరాదు. మరియు జీబ్రా క్రాసింగ్ ముందు ఏ వాహనాన్ని దాటి ముందుకు పోరాదు.
3. ఇతర వాహనాలను సకాలంలో దాటాలి. అయితే తగు సంజ్ఞలను ఇస్తూ ఎదురుగా ఏ వాహనం రావటం లేదని నిశ్చయించినపుడే ఈ పని చేయాలి.
4. తెలివితో వేగాన్ని సరిచూడాలి. జన సమ్మర్థం, వాహన సమ్మర్థం లేని సరియైన స్థలాల్లోనే వేగాన్ని పెంచాలి.
5. గేర్‌ను వేగాన్ని బట్టి సరియైన సమయంలో ఉపయోగించాలి.
6. వాహనం హారన్‌ను బాగా ఆలోచించి వాడాలి. సరియైన సంజ్ఞలు చేసి వాహనం లైట్లను ఉపయోగించాలి.
7. వాహన చోదకుని దృష్టిని వాహనంపై వెనుక కూర్చుండి ప్రయాణించువారు అనవసరమైన విషయాల వైపుకు మళ్ళించరాదు.
8. రోడ్డును ఉపయోగించు ఇతరులపై గౌరవాన్ని చూపాలి.
9. మోటారు సైకిలు, స్కూటరు నడుపువారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. ఇది తీవ్ర ప్రమాదాలను నివారిస్తుంది.
10. బండిని పక్కకు మళ్ళించునపుడు వంపుల దగ్గర, సందుల దగ్గర, బాగా ఏటవాలుగా మళ్ళ కూడదు.
11. తడిసిన రోడ్లపైన, జారిపోవు రోడ్లపైన అతి జాగ్రత్తగా వాహనాలు నడపాలి. లేకుంటే ప్రమాదానికి అవకాశాలు ఎక్కువ.
12. మద్యము సేవించి మరియు సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలను నడుపరాదు.

**ఏవైనా 8 పాయింట్లు. $8 \times {}^1/_2$ = 4 మా**



http://apsocial.weebly.com/ 

## SECTION – IV

**5 x 1 = 5 M**

సూచనలు :

మీకు ఇవ్వబడిన ప్రపంచ పటంలో ఈ క్రింది వాటిని గుర్తించుము.


23. **Group - A**

1) మక్కా–మదీనా 2) కార్సికా ఐలాండ్ 3) ఇంగ్లాండ్ 4) స్పెయిన్ 5) మధ్యధరా సముద్రం

లేదా

**Group - B**

1) ఈజిప్టు 2) హిందూ మహాసముద్రం 3) జపాన్ 4) దక్షిణ కొరియా 5) ఢిల్లీ



## PART - B

**15 M**

సూచనలు : 1. ప్రతి ప్రశ్నకు $^1/_2$ మార్కు

2. కొట్టివేసి వ్రాయడం, పైన దిద్దడం అంగీకరించబడదు.

1. ఈ క్రింది వాటికి సరియైన సమాధానమును ఎన్నుకొని ప్రక్కన గల కుండలీకరణములో వ్రాయండి.

$10 \times {}^1/_2 = 5$ మా

| Q.No's | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **Answers** | **B** | **C** | **D** | **B** | **C** | **A** | **C** | **C** | **D** | **A** |

**II.** క్రింది ఖాళీలను సరియైన పదములతో పూరింపుము $10 \times {}^1/_2 = 5$ మా

11. నమీబియా
12. అడాల్ఫ్ హిట్లర్
13. డ్యూమా
14. 1764
15. బౌద్ధం
16. రష్యా / U.S.S.R
17. అంతర్జాతీయ ద్రవ్య నిధి (International Monetary Fund)
18. 1961
19. 1974
20. W.C. బెనర్జీ

**III.** సరియైన సమాధానానికి సంబంధించిన అక్షరము కుండలీకరణంలో వ్రాసి జతపరచుము.

$10 \times {}^1/_2 = 5$ మా

| **Group A** | | **Group B** | |
|---|---|---|---|
| 21. | D | 26 | C |
| 22. | C | 27 | E |
| 23. | E | 28 | A |
| 24. | B | 29 | B |
| 25 | A | 30 | D |



http://apsocial.weebly.com/